


సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
T/TG/2024/1225/9690/1229




ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 32 ఎడిటర్ : పొలగోని రాజేష్ ఆదివారం 30 -03-2025 పేజీలు : 8 వెల : 4-00

# జగన్ అప్పులతో రాష్ట్రానికి శాపం

- పథకాల అమలుకు ఆర్థిక భారం
-అయినా సూపర్ సిక్స్ పథకాల అమలు
-బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

వివరాలు 2లో



# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

సిఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ

నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి




**సిమ్లా,సాయి సూర్య** : తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టు కొని అవసరమైన విద్యుత్ కొనుగో లుకు ప్రభుత్వం సిద్ధమ య్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్ర దేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా

మిగతా 2లో

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం



- ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు
- భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,సాయి సూర్య** : హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట బూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా

మిగతా 2లో

# పాస్టర్ ప్రవీణ్ డెత్ మిస్టరీపై దర్యాప్తు

ఆయన ఎక్కడెక్కడికి వెళ్లిందనేదానిపై ఆరా

ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కీలక ప్రకటన



# మయన్మార్‌లో వరుస భూకంపాలు

- భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు
- ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య
- ముమరంగా సహాయక చర్యలు భారత్ సాయం అందచేత...
- ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం




**న్యూఢిల్లీసాయి సూర్య**

మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకం పనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి.

- మిగతా 2లో పేజీలో



సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 30 మార్చి 2025

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

(మొదటి పేజి (తరువాయి)

రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే



మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు- భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు-, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు-అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# పాస్టర్ ప్రవీణ్ డెత్ మిస్టరీపై దర్యాప్తు

ఏలూరు,మార్చి 29 సంచలనం సృష్టించిన పాస్టర్ ప్రవీణ్ మిస్టరీ డెత్ కేసుపై ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కీలక ప్రకటన చేశారు. పాస్టర్ ప్రవీణ్ ఈనెల 24వ తేదీన హైదరాబాద్ నుండి బయలుదేరి, రాజమండ్రి శివారు కొంతమూరు వద్ద అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఐజీ అశోక్ మాట్లాడుతూ, పాస్టర్ ప్రవీణ్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరారు. మధ్యాహ్నం 1 గంటకు చౌటుప్పల్ టోల్ గేట్ వద్దకు చేరుకున్నారు. విజయవాడలో 3 నుండి 4 గంటల పాటు గడిపారు. ఆయన అక్కడ ఎవరిని కలిశారు? ఏం చేశారు? అనే విషయంపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతి కేసులో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని అధికారు లను ఆదేశించారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసు శాఖ, ఉన్నతాధికారుల సూచనల మేరకు దర్యాప్తును వేగవంతం చేసింది.

పోలీసులు హైదరాబాద్ నుండి రాజమండ్రి వరకు పాస్టర్ ప్రవీణ్ ప్రయాణించిన మొత్తం 15 గంటల సీసీ కెమెరా ఫుటేజ్‌ను సేకరించి పరిశీలిస్తున్నారు. ప్రయాణ సమయంలో ఆయన ఎవరితో ఉన్నారు? ఎవరిని కలిశారు? వంటి అంశాలపై వివరంగా దర్యాప్తు చేపట్టారు. పాస్టర్ ప్రవీణ్ మృతదేహంపై నిర్వహించిన పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఇప్పటికే అందింది. అయితే నివేదికలో పూర్తి వివరాలు అందలేదు.

పోస్టుమార్టం రిపోర్ట్‌లో ఇంకా విశ్లేషణ అవసరమైన కీలక అంశాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ మృతదేహాన్ని పరిశీలించగా, చేతులు, కాళ్లపై రాపిడి గాయాలు ఉన్నట్లు- గుర్తించారు. ఈ గాయాలు ఎక్కడ, ఎలా ఏర్పడ్డాయి? అనేదానిపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సోషల్‌మీడియా అకౌంట్లపై దృష్టిపెట్టండి

హైదరాబాద్, మార్చి29బీఆర్‌ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ మరే విషయంలో ఎందుకు ఉండటం లేదని, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నదా అని బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ సోషల్‌మీడియా అకౌంట్ల మీద ఒక్క కేసు కూడా ఎందుకు పెట్టడం లేదని నిలదీశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి కేవలం బీఆర్‌ఎస్ సోషల్‌మీడియా అకౌంట్లే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మార్ఫింగ్ ఫొటోలను పోస్టు చేస్తున్నారని, కాంగ్రెస్ సోషల్‌మీడియా అకౌంట్ల నుంచి దారుణంగా ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్‌పై దారుణమైన పోస్టులు పెడితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెడుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అడిగారు. గౌతమ్, దిలీప్ కొణతం, మన్నె క్రిశాంక్ సోషల్‌మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండదని.. అయినా వారిపై కేసులు ఎలా నమోదు చేస్తున్నారని ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారని, వారంతా ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. సోషల్‌మీడియాలో ప్రజల బాధను పోస్టు చేస్తే.. అది ఆర్గనైజ్‌డ్ క్రైమ్ ఎలా అవుతుందని నిలదీశారు. ఇవాళ తెలంగాణలో ఆర్గనైజ్‌డ్ క్రైమ్ చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీలు అని, వాటి మీద కేసులు పెట్టాలని సూచించారు.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోలు



(మొదటి పేజి (తరువాయి)

స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు

.థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది.



ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

# హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం

(మొదటి పేజి (తరువాయి)

రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన టిడిపి



న్యూఢిల్లీ,మార్చి 29: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# జగన్ అప్పులతో రాష్ట్రానికి శాపం

కడప,మార్చి29( ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. జగన్ చేసిన అప్పుల దరిద్రమే ఈ పథకాల అమలుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైనాట్ 175 అని 11స్థానాలకు దిగజారిపోయారని.. మళ్లీ పోటీచేస్తే ఆ ఉన్న 11సీట్లు కూడా వైసీపీకి రావని విమర్శలు చేశారు. భవిష్యత్ ఎన్నికల్లో అవినాష్‌ను ఎంపీగా, జగన్‌ను ఎమ్మెల్యేగా ఒడిస్తానని అన్నారు. జగన్‌కు స్కీంలు తెలియవు.. స్కాంలు మాత్రమే తెలుసునని ఆరోపించారు. జగన్, అవినాష్‌లు లోపలకు పోయే -టైమ్ ఆసన్నమైందని ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు. జగనన్నను చూసి అధికారులు పరిగెత్తారని అవినాష్ చెప్పడం విడ్డురంగా ఉంది. ఉన్నది లేనట్లు- లేనిది ఉన్నట్లు- చెప్పడంలో వాళ్లు దిట్టలు.. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ జరిగింది.. జగన్, అవినాష్‌లకు అంతా తెలుసు. అవినాష్ రెడ్డికి వివేకా కేసులో ప్రమేయం లేదా. పాడా నిధులు రూ.800 కోట్లు- వాడుకున్నారు. చిత్రావతి నీళ్లు పులివెందులకే చేరలేదు. అయిదు రోజుల క్రితం జగన్‌పై నేను చేసిన వాఖ్యలపై ఎంపీ అవినాష్ స్పందించారు.

# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా

## మద్దతుగా పాల్గొన్న వైకాపా నేతలు




విజయవాడ,మార్చి 29 వక్ఫ్ సవరణ బిల్లు 2024కి వ్యతిరేకంగా ముస్లీం వర్గాలు చేస్తున్న మహా ధర్నాకి వైసీపి మద్దతు ఇచ్చింది. ఈ ధర్నాకు హాజరైన మాజీ మంత్రి పేర్నినాని, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, వైసీపీ నేతలు షేక్ ఆసిఫ్, నూరి ఫాతిమా, నారాయణమూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నాం.. పార్లమెంట్ లో కూడా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తామని తేల్చి చెప్పారు. ఇక, ముస్లిం వ్యక్తుల సంప్రదాయాలు, వ్యవహారాల్లోకి రావడాన్ని వ్యతిరేకిస్తున్నాం.. ముస్లింలకు రంజాన్ తోఫా ఇస్తామని అధికారంలోకి వచ్చిన టీ-డీపీ.. రంజాన్ సమయంలో జరుగుతున్న దాడిని ఖండించడం లేదు అని మాజీమంత్రి పేర్నినాని పేర్కొన్నారు. ఇక, టీడీపీ పాలనకు బ్రిటిష్ పాలనకు పెద్ద తేడా లేదు అని పేర్నినాని ఆరోపించారు. సీఏఏకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత జగన్ ది.. జగన్ చేసినట్లు- చంద్రబాబు చేయగలడా అని ప్రశ్నించారు. 40 ఏళ్ల అనుభవం నాలుగు సార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకుంటే కాదు ఆచరణలో చేసి చూపించాలి.. పార్లమెంట్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా వైసీపీ పోరాటం చేస్తుంది అని వెల్లడించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
ఆదివారం 30 మార్చి 2025

# చందూరు మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

## – మాదగోని వెంకన్న గౌడ్



చండూరు మార్చి 29 (సూర్య టుడే):చండూరు మండలం పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బిజెపి ఓబీసీ మోర్చా చండూరు మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలందరూ ఉగాది పండుగను కొత్త సంవత్సరంగా భావిస్తారు. చండూరు మండల ప్రజలకు నూతన తెలుగు సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పండుగ ప్రత్యేకత ఉగాది పచ్చడి, పంచాంగం. ఉగాది పచ్చడి మాదిరిగానే కష్టం సుఖం దుఃఖం క్రోధం ప్రేమ ఆప్యాయత అనురాగాలు మనిషి జీవితంలో ఇవ్వని ఉంటేనే జీవితం అన్నారు. చండూర్ మండల ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. మరొకసారి చండూరు మండల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల వ్యతిరేకత మొదలైంది - బిజెపి నాయకులు





చండూర్ మార్చి 29 (సూర్య టుడే):పల్లెల్లో ఉద్యమం మొదలైంది ఇచ్చిన హామీలు ఇస్తావా!? చస్తావా అంటున్న ప్రజలు?

కాంగ్రెస్ ప్రజాపాలనపై తిరుగుబాటు మొదలైంది. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన 6 గ్యారంటీలను ,420 హామీలు అమలు చేయకపోవడంతో.... భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం , చండూర్ మండలం గొల్లగూడం గ్రామంలో చేయూత పథకం ద్వారా ఆసరా పెన్షన్ 4000/- ,మహాలక్ష్మి పథకం ద్వారా 2500/- వెంటనే అమలు చేయాలని దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వనికి అందచేసి అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అమలు చేయాలి అని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. శనివారం రోజు కార్యక్రమంలో గొల్లగూడెం లో నాలుగో రోజు, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, బి జె వై ఎమ్ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మాధగోని నాగార్జున, ఓ బి సి మోర్చ అధ్యక్షులు మాధగోని వెంకన్న గౌడ్, మండల ఉపాధ్యక్షులు నలుపు రాజు, యాదయ్య , ఇటుక మల్లయ్య, బోయపల్లి సాయి, బూత్ అధ్యక్షులు స్వామి, నరాల సందీప్, యాదయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్, ప్రాథమిక అంశాలపై రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తి



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 29జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలిమినేడు గ్రామానికి చెందిన 8 మరియు 9వ తరగతి విద్యార్థు లకు సివిఆర్ కళాశాలలో కంప్యూటర్ ప్రాథమిక అంశాలపై ఏర్పాటుచేసిన ఐదు రోజుల కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం శనివారం పూర్తయింది. ఐదు శనివారాలలో ఏర్పాటుచేసిన ఇట్టి శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం శనివారం సివిఆర్ కళాశాలలో జరిగింది. ఈముగింపు కార్యక్రమంలో సివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చాలా ఉత్సాహంగా, విజయవంతంగా కంప్యూటర్ కు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానం నేర్చుకున్నందుకు వారికిహృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సివిఆర్ కళాశాల యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే విధమైన సామాజిక స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఇలాంటి కార్యక్రమాలలో తమ పాఠశాలకు ప్రథమ ప్రాధాన్యాన్ని ఇవ్వవలసిందిగా కళాశాల యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువయ్యే అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు.ఈ ముగింపు సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ సి శివారెడ్డి, కంప్యూటర్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ వాణి వత్సల , అసోసియేట్ ప్రొఫెసర్ సాగర్, ఇతర ప్రొఫెసర్లు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అరుణ శ్రీ , వెంకటయ్య పాల్గొన్నారు.

# చండూరు నుంచి నేరుగా యాదగిరి గుట్టకు బస్సు సౌకర్యం కల్పించాలి: సురేందర్ రెడ్డి




చండూరు మార్చి 29 (సూర్య టుడే):
ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టకు చండూరు నుండి నేరుగా వెళ్లేందుకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలని సామాజిక కార్యకర్త, తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్ రెడ్డి ఆర్టీసీ అధికారులను కోరారు. పుణ్యక్షేత్రానికి వెళ్లాలంటే మహిళలు, చిన్నపిల్లలతో ప్రయాణం చేస్తూ పలుమార్లు బస్సులను మారాలంటే ప్రయాణికులు అవస్థలు ఎదురవుతున్నాయని అన్నారు. నరసింహ స్వామి వెలసిన యాదగిరిగుట్టకు చండూరు నుంచి నేరుగా వెళ్లేందుకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను అతను కోరారు.

# నీటి ఎద్దడి నీ నివారించడం లో ప్రభుత్వం విఫలం అవుతుంది - కొమ్ము గణేష్



చండూరు మార్చ్ 29 (సూర్య టుడే): మండలంలో చాలా గ్రామాల్లో ప్రజలు తాగు నీరు సరిగా లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అని, సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ అన్నారు, వేసవి కాలం కావున ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి పని నీరు అవసరం అని, అలాంటిది తాగు నీరు సరిగా లేక గ్రామాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు అని కొమ్ము గణేష్ వ్యాఖ్యానించారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని స్థానిక అధికారులు మరియు మునుగోడు ఎమ్మెల్యే, ప్రజలకు తాగు నీరు సమస్య లేకుండా ప్రజలకు తాగు నీరు అందించాలని సూచించారు, పల్లె ప్రాంత ప్రజలకు తాగు నీరు సమస్య మరల తలెత్తకుండా చూసి ,ఈ తాగు నీరు సమస్య ను అతి త్వరగా పరిష్కరించాలాని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ప్రభుత్వాని డిమాండ్ చేశాడు.

# చండూరు నూతన ఎమ్మెల్సీ ని కలిసిన - కాంగ్రెస్ నాయకులు



చండూర్ మార్చి 29 (సూర్య టుడే):
ఎమ్మెల్యే కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ను శనివారం రోజు కలిసి శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, చింతమల్ల గోపాల్, పెరిక హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు




చండూరు మార్చి 29 (సూర్య టుడే):
శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానం లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు చేసిన చండూర్ మున్సిపాలిటీ అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు గండూరి జనార్ధన్, కురుమ సంగం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు అందిర్కరాజశేఖర్ పాల్గొన్నారు

# జూవికలాంగులు కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో ఉద్యమం

## విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య



యాచారం సూర్య న్యూస్ (మార్చి 29):. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులను చిన్నచూపు చూస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మరొక ఉద్యమం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య పిలుపు నిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని హామీ ఇప్పటికీ అమలు చేయలేదని చెప్పారు. బడ్జెట్లో వికలాంగులకు కేటాయింపు లేదని ఘాటుగా ఆయన స్పందించారు. వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్ డబ్బులు ఎప్పుడిస్తారని, ఎదురుచూస్తున్నారు. ప్రతి నెల ఒకటవ తారీకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగులు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అనుబంధం విభాగాల పూర్తిస్థాయి కమిటీలు వేసుకోవాలని కోరారు. పూర్తిస్థాయి కమిటీలు వేసుకొని కాంగ్రెస్పై మరో ఉద్యమాన్ని కి సిద్ధం కావాలని కోరారు. ఏప్రిల్ 6 ను నారాయణపేటలో, ఏప్రిల్ ఏడున్నావ్ గద్వాల జిల్లా, ఏప్రిల్ 8న వనపర్తి జిల్లా, ఏప్రిల్ 9న వికారాబాద్ జిల్లా, ఏప్రిల్ 10ను రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 11 నల్లగొండ జిల్లా అనుబంధ వివాగల సమావేశం ఉంటుందని తెలియజేశారు. వికలాంగులు ప్రతి ఆయా జిల్లా కమిటీలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## మున్సిపల్ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్



చండూరు మార్చి 29 (సూర్య టుడే):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని మునిసిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు లక్కినేని గూడెంలో బీజేపీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఆసరా పెన్షన్ 4000, మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, రాష్ట్ర స్టడీ సర్కిల్ నాయకులు భూతరాజు శ్రీహరి, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సామ వెంకట్ రెడ్డి, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు గండు శ్రీకాంత్, కె శంకరయ్య, చంద్రమౌళి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పంచాంగం ఆవిష్కరణ



చండూరు మార్చి 29 (సూర్య టుడే):
నల్లగొండ జిల్లా పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో విశ్వా వాసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమము శనివారం చండూరులో జరిగినది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు గంజి ముత్యాలు, రాష్ట్ర పద్మ బ్రాహ్మణ సంఘ కార్యదర్శి భోగ మహేష్ పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పద్మ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు మస్నా తిరుపతయ్య, కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణ, ముఖ్య సలహా దారు ఐటిపాముల రాజలింగం, నల్లగొండ జిల్లా పద్మ బ్రాహ్మణ కార్యవర్గం, పద్మ బ్రాహ్మణ పురోహితులు పాల్గొన్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక

ఆదివారం 30 మార్చి 2025

## పాస్టర్ ప్రవీణ్ హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



చండూరు మార్చి 29 (సూర్య టుడే): ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి జిల్లా కొవ్వూరు సమీపంలో రెవరెండ్ డాక్టర్ ప్రవీణ్ పగడాల పాస్టర్ ను, అతి దారుణంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ, హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి, వారి కుటుంబన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ నేరెళ్ల ప్రభుదాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్య జరిగిన ప్రాంతంలో ఉన్న సిసి ఫుటేజ్ లను భద్రపరిచి, వారిలో ఉన్న నిందితులను ఎంతటి వారైనా శిక్షించాలని, మృతుని కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఇలాంటి పాషావిక చర్యలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాలలో ఇలాంటి గోరాలు ఇంతవరకు జరగలేదని,ఇకపై ఇలాంటి హత్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రపంచ క్రైస్తవులంతా ఈ ఘటనను ఖండించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, బహుజనులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఘనంగా సన్మానం



చండూర్ మార్చి 29 (సూర్య టుడే): నల్గొండ జిల్లా కేంద్రంలో శనివారం రోజు ఇటీవల ఎమ్మెల్యేల కోటలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి వారితో కాంగ్రెస్ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ సర్పంచ్ నకిరేకంటి యాదయ్య, ఆరెళ్ళ సైదులు. బొల్లం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మర్క సురేష్ పాదయాత్ర లో పాల్గొన్న సగర సంఘం నాయకులు



చండూరు మార్చి 29 (సూర్య టుడే): తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నిర్ణయం మేరకు శ్రీరామ నవమికి భద్రాచలం లో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తున్న సందర్భంగా శనివారం రోజు నార్కట్ పల్లిలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర పాదయాత్ర లో పాల్గొనడం జరిగింది. నల్గొండ జిల్లా అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర, ప్రధాన కార్యదర్శి బలుగూరు కరుణాకర్ సగర, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు రాసాల నరేష్ సగర, కోశాధికారి రాసాల ఆంజనేయులు సగర, జిల్లా నాయకులు పెండెం వెంకటేశ్ సగర, నేర్లకంటి సుధాకర్ సగర, అమ్మానబోలు సగర సంఘం నాయకులు ఉంగరాల యాదగిరి సగర, కళ్ళేట్ల రాజు సగర, తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి




తేదీ 29/03/2025 న,జహీరాబాద్ సూర్య న్యూస్ ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో ఈరోజు జహీరాబాద్ మండలం కోత్తూర్ గ్రామానికి చెందిన ప్రదీప్ లబ్ధిదారుడికీ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి,మాజీ సర్పంచ్ జగన్మోహన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమయ్య,గుండా రెడ్డి, సుభాష్ రెడ్డి,మల్లారెడ్డి,బి.మల్లీకార్జున్ . నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు . యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే యుగాది పర్వదినం

- షడ్రుచుల సమ్మేళనం ఉగాది.
- పురాణాల ప్రకారమే పండుగ విశిష్టత.
- నేటి ఉగాది పర్వదినంపై ప్రత్యేక కథనం







సూర్య టుడే న్యూస్ నెట్వర్క్ ఇంచార్జ్ వెంకటేష్ మార్చి 29: కాలం ఒక ప్రవాహం..అది నిరంతరం సాగుతూనే ఉంటుంది. దాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్టు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది పర్వదినం. స్వస్తిశ్రీ చంద్రమానేన విశ్వావశు నామ సంవత్సర చైత్రమాసం ఉత్తరాయణం వసంత రుతువు శుక్ల పాడ్యమి ఆదివారం రేవతి నక్షత్రంలో ఈ ఏడది మార్చి 30న ఉగాది వచ్చింది. అనాదిగా వస్తున్న ఉగాది పండుగ ...యుగాది.. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజును కాలం అడుగు పెట్టిన రోజుగా ఉగాది పండుగగా, కొత్త సంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు.

### ప్రకృతి పండుగ

మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే.. దాన్ని ఏ కోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగ ఉగాది ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో. నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. వసంతుడిఆటల్ని చూసి మనసు పరవశించి పోకుండా..ఉండగలదా ప్రకృతి పండుగ..ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. ఉగ.. అంటే నక్షత్ర గమనం, జన్మ ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి ఆది ఉగాది. అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుకు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని. ...త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం. ఆ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని పురాణాల్లో ఉంది. బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు.మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటుఇతర రాష్ట్రాల్లో కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు. తెలుగు రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ఉగాది ( సంవత్సరాది).. కర్ణాటక, మహారాష్ట్రలో ..గుడిపాద్వా... తమిళనాడులో .....పుత్తాండు.. అనే పేరుతో... కేరళలో...విషు...., పంజాబ్ లో ....వైశాఖీ.... బెంగాల్లో ....పొయిలా బైశాఖ్ అనే పేర్లతో ఉగాది పండుగను జరుపుకుంటారు.

### ఏమేం చేస్తారు?

రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి.

ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రంచేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే.. మరోవైపు వేడివేడిగా బక్ష్యాలు తయారవుతుంటాయి. పచ్చడి, వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి, కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరుకుంటారు. తర్వాత ఇంటిల్లిపాది పరగడపున ఉగాది పడి తిని, తర్వాత బక్ష్యాలు తింటారు.ఉగాదినాడు.. తెలంగాణలో కొన్ని పల్లెల్లో మాంసం కూడా తింటారు. కోడి పుంజులను కోసి గ్రామ దేవతల మొక్కులు తీర్చుకుంటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఈ రోజు చేసే తైల అభ్యంగన స్నానం శరీరానికి నువ్వులు నూనె పట్టించి నలుగుపిండితో చేసే స్నానం) శరీరంలో ఉన్న టాక్సిన్స్ (విషపదార్థాలు)ను తొలగిస్తుందని నమ్ముతారు.

### పంచాంగ శ్రవణం.. కవి సమ్మేళనం

ఉగాది రోజు పంచాంగ పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం వల్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో తిథి. నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు, ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది. అలాగే, ఉగాది రోజు కవులు ప్రత్యేకంగా 'కవి సమ్మేళనం' నిర్వహిస్తారు.

కొత్త, పాత కవులు కొత్త ఆలోచనలు. పాత ఒరవళ్ళు కలిపి కొత్త పద్యాలు, కవిద రచించి, చదువుతారు. భారతదేశం సాంప్రదాయాలకు పెట్టింది పేరు ప్రకృతితో మమేకమై మానవుడు మనుగడ సాగిస్తూ హిందూ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నారు అనే విషయంలో భారతీయులకు ఎవ్వరు సాటి రారు.

## వాలీబాల్ క్రీడాకారులకు బహుమతి అందజేసిన నేనావత్ కిషన్ నాయక్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్29

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సదర్భగా క్రీడలతో క్రీడాకారుల మధ్య సత్సంబంధాలు పెరుగుతాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ అన్నారు. కొండమల్లేపల్లి లో మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన రాజమండ్రి జట్టుకు ఆయన శనివారం మొదటి బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులలో క్రీడల వలన శరీర దారుఢ్యం మెరుగుపడుతుందని సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో క్రీడాకారులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తే రాష్ట్రాలకు దేశానికి మంచి పేరు తెచ్చి పెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డి అబీబ్,యండి ఆసిఫ్, ఎస్డి సయ్యద్ ,ఎస్డి నదీమ్, ఎస్ కే ఇలియాస్, యండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న :ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 29

ముస్లిం సోదరుల పవిత్రమైన "రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ నియోజకవర్గం ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్లి మాట్లాడుతూ రంజాన్ను 'రమదాన్ ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారు. దానధర్మాలు చేస్తారు. పండుగ అనేది ఏ మతానికి, కులానికి సంబంధించినది అయినా కావచ్చు, దాని వెనుక అద్భుతమైన సందేశం ఉంటుంది. అలాగే రంజాన్ పండుగ వెనుక కూడా మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉంది. ఇది క్రమశిక్షణను, దాతృత్వాన్ని, ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుంది. ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు. అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం. కార్యక్రమంలో ఇమాము అక్బర్ రషీద్ జాంగిర్ ఆజాద్ మౌలానా షరీఫ్ ఖాసీం గౌస్ నజీర్ రాజు, అది నారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు....

# చింతపల్లి చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి వస్కకుల కృష్ణయ్య



చింతపల్లి. సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 2 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు సంభవిచి నిరుపేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వసక్కుల కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు డాక్టర్ పొట్ట బత్తుల విజయ్ కుమార్ లు అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించడం, పట్వారి వ్యవస్థను రుద్దుపరిచి మండల వ్యవస్థను ఏర్పాటు చేయడం నిరుపేదలకు పక్కా గృహాలు అందించడం లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదల గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నిలిచిపోవడం ఒక చారిత్రక ఘట్టమన్నారు. బీసీ ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత కల్పించి అసెంబ్లీకి, పార్లమెంటుకు పంపిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఎన్టి రామారావు ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిన దీర్ఘకానికంగా ఉండే విధంగా వారు పాలన కొనసాగించారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే నేటి పాలకులు అమలు చేస్తున్నారని వారు వ్యాఖ్యానించారు. నేడు 2 తెలుగు రాష్ట్రాలలో బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఎన్టీ రామారావు చిరస్థాయిగా నిలుచుండి పోతారన్నారు. వారు పెట్టిన రాజకీయ భిక్షతోనే ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు ప్రజలకు సేవలు అందిస్తు న్నారు అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్ధగోని నరసింహ, దోటి సంతోష్, రెడ్డవోని పెద్దయ్య, సూరి ముత్యాలు, ఏదుల బాలయ్య, సీతారాములుయాదవ్, వసక్కుల రాజేష్, అంజితదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 29ఈ పండుగ కొత్త ఆశలు, ఆనందం, శాంతి, ఆరోగ్యం, మరియు సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నాను.

ఉగాది అనేది మన సంప్రదాయాల గొప్పతనాన్ని సూచించే పర్వదినం. ఇది మన సంస్కృతిని, విలువలను, భవిష్యత్‌పై నమ్మకాన్ని ప్రతిబింబించే గొప్ప రోజు. ఈ కొత్త సంవత్సరం మీ జీవితాల్లో ఆనందం నింపాలి. ప్రతి కుటుంబంలోసంతోషంవెల్లివిరియాలి. అభివృద్ధి మార్గంలో మన నియోజకవర్గాన్ని, మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఊట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 29

తెలంగాణ ఎమ్మెల్యే కోటాలో నూతనంగా ఎమ్మెల్సీ గా నియమతులైన కేతవత్ శంకర్ నాయకు గారికికొండమల్లెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి గారు శాలువ తో చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్ తదితరులు ఉన్నారు.

## మాంస వ్యర్థాలవేలంపాట రూ.5.81లక్షలు.



త ు ర ్ క య ం జ ా ల ్ ,

సూర్యటుడే:తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోకమిషనర్ అమరేందర్ రెడ్డి సమక్షంలో చికెన్, ఇతర మాంస వ్యర్థాల సేకరణకు నిర్వహించిన వేలం పాట లో రూ.5.81లక్షలకు అజ్లాన్ ఎంటర్ ప్రైజెస్ అధినేత ఎం.డీ షబ్బీర్ ఈ కాంట్రాక్టును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు లోబడి వ్యర్థాలను స్వీకరించి, ప్రాసెసింగ్ పరిశ్రమలకు తరలించాలన్నారు, లేదంటే వేలం రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, పలు చికెన్ సెంటర్ల యజమానులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి:వంగేటి లక్ష్మారెడ్డి



తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాల యజమా నులు తమ ఆస్తిపన్నును సకాలంలో చెల్లిం చిమున్సిపల్ అభివృద్ధికి సహక రించాలని రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, తుర్కయంజాల్ రైతు సేవా సహకారసంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తన నివాసంలో తొర్రూరులోని వాణిజ్య సముదాయాల ప్రాంగణానికి సంబంధించి రూ.73వేల ట్యాక్స్‌ను మున్సిపల్ సిబ్బందికి చెల్లించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అర్చన, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



తేదీ 29/03/2025 న,జహీరాబాద్ సూర్య న్యూస్ ఎషియన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ముస్లిం సోదరుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రామ్ రెడ్డి , ఎమ్మార్వో రవీందర్ , మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ ఆయా మండల,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి,కండెం.నర్సింహులు,శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ ,మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు జమిలాలోద్దిన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమయ్య, ముల్తాని,మల్లారెడ్డి,జగన్మోహన్,గుండా రెడ్డి,అక్బర్,మహ్మద్ జాఫర్, శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి ,ముస్లిం మతపెద్దలు,ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ నాయకులు , అధికారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీర్లపల్లి శంకర్ పై ప్రశంసల వర్షం కురిపించిన గ్రంథాలయ చైర్మన్ కొప్పుల మధన్ మోహన్ రెడ్డి.



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 29): షాద్ నగర్ గ్రంధాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పండుగ పురస్కరించుకొని కవి సమ్మేళనం నిర్వహించిన సందర్భంగా గ్రంధాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి ఎమ్మెల్యే ను బహుశా నేను చూడలేదని అన్నారు. గ్రంధాలయం సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసిన సమ్మేళన కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పై ప్రశంసల వర్షం కురిపించారు.

## కొండమల్లేపల్లి మండలం ప్రాంతీయ గ్రామ ప్రజలందరికీ పీ ఆర్ జే జీపీఎస్ ట్రాక్ అధినేత నరేందాసు పవన్ కుమార్ తరుపున శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు




కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 29 ఈ పండుగ కొత్త ఆశలు, ఆనందం, శాంతి, ఆరో గ్యం, మరియు సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నాను. ఉగాది అనేది మన సంప్రదాయాల గొప్పతనాన్ని సూచించే పర్వదినం. ఇది మన సంస్కృతిని, విలువలను, భవిష్యత్‌పై నమ్మకాన్ని ప్రతిబింబించే గొప్ప రోజు. ఈ కొత్త సంవత్సరం మీ జీవితాల్లో ఆనందం నింపాలి. ప్రతి కుటుంబంలోసంతోషంవెల్లివిరియాలి. అభివృద్ధి మార్గంలో మన నియోజకవర్గాన్ని, మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.కొండమల్లేపల్లి ప్రాంత ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 29

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చెరువు కట్ట పైన ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, జెండా ఆవిష్కరణ చేసారు. ఈకార్యక్రమం ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు జక్కరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ బోలో సీతయ్య, బోనగిరి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కాసోజు వీరాచారి, సొసైటీ డైరెక్టర్ బొమ్మకంటి అశోక్,దాసు గౌడ్, పేరాల శేఖర్రావు, ముమ్మిడి శ్రీనివాస్ చారి, కప్పరి అంజయ్య,బిక్షపతి, భూసాని ప్రభాకర్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



చండూరు మార్చి 29 (సూర్య టుడే): రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు తెలంగాణ ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందును శనివారం రోజున చండూరు మండల కేంద్రంలోని మజీదులో సాయంకాలం నమాజ్ అనంతరం చండూరు ఆర్డీవో శ్రీదేవి ముఖ్య అతిధులుగా పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మోహన్ సాబ్, కమ్రుద్దీన్, సయ్యద్ జావేద్, జిన్నా,ఖలీల్, సాదక్, హైమద్, ఎజాస్, సమీర్, నాసర్, సజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం విజయవంతం.



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 29):
కేశంపేట్ మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయంలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆదారిత అక్రమ రవాణా వంటి అంశాల పైన ఎమ్ ఎస్ ఓ బి మరియు వి ఓ ఏ లకు శనివారం ఒక్కరోజు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ ఆజం అలీ, మండల ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఎంపీ ఓ కిష్టయ్య హాజరయ్యారు. మండల తాసిల్దార్ ఎమ్మార్వో మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత అక్రమ రవాణా మరియు లైంగికంగా వేధించడం ఆన్ లైన్ నేరాలు మొదలైన వాటిలో జాగ్రత్తలు తీసుకోవాలని సమాజంలో మహిళలకు, పిల్లలకు సూచనలు ఇవ్వాలని మహిళా శక్తి మహిళలకు సూచనలు ఇచ్చారు. చాలామంది మహిళలు అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. మండలంలోని మహిళా శక్తి సంఘాల మహిళలు గ్రామీణ ప్రాంత మహిళలకు, పిల్లలకు అవగాహన కల్పించాలని సూచనలు ఇచ్చారు. ఈ సమావేశానికి మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి కోశాధికారి గీత డిఆర్డిఏ ఏపిఎం భగవంతు సీసీలు రామచంద్రయ్య మల్లేష్ తిరుపతమ్మ నరసింహ సమైక్య సిబ్బంది కవిత మహేందర్ లక్ష్మణ్ మరియు గ్రామ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలి**

**ఈ ఏడాది నిండూ ఆశలతో పులకించాలి**
**- గుర్రం చంద్రశేఖర్ రెడ్డి**



యాచారం సూర్య న్యూస్,( మార్చి 29 ) : తెలుగు నూతన సంవత్సరం విశ్వ నామ ఉగాది పర్వదినం సందర్భంగా ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ప్రజలకు గుర్రం చంద్రశేఖర్ రెడ్డి శనివారం మున్సిపల్ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తీపి, చేదు, వగరు, పులుపు కలగలిపిన షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తోందన్నారు. ఈ పర్వదినాన పంచాంగ శ్రావణం జరుపుకోవడంతో పాటు రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉంటాయో తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ తెలుగు నూతన సంవత్సరాదిలో కొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకూ సాగాలని, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ తెలుగు సంవత్సరంలో రైతులకు, మహిళలకు, కార్మికులకు, యువతకు మంచి జరగాలని.. అన్ని రంగాల్లో విజయం చేకూరాలని భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానన్నారు. తెలుగు సంవత్సరం ప్రధానంగా రైతులకు బాగా వర్షాలు పడి, పంట దిగుబడి బాగా రావాలని వ్యవసాయ రంగంలో లాభాలు రావాలని, రైతులకు లాభం చేకూరాలని కోరుకుంటున్నానన్నారు. ఉగాది వేడుకలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలన్నారు. కొత్త ఆశలతో ముందుకెళ్లాలన్నారు. ఈ ఏడాది ప్రజలందరికీ, ముఖ్యంగా రైతులకు మంచి జరగాలని ఆకాంక్షించారు.

## మతసామరస్యానికి ప్రతీకలు హిందూ, ముస్లిం పండగ పర్వదినాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 29 మార్చి నెలాఖరున హిందువుల పండుగ ఉగాది ముస్లింల పండుగ రంజాన్ వెంట వెంటనే రావడం హిందూ ముస్లింల మతసామరస్యానికి ప్రతిగా నిలుస్తాయని చింతపల్లి మండల యువకులు వి. మధు, ఎం.డి ఖలీల్ అన్నారు. గత మండలం రోజుల నుండి ముస్లింల మందిరాల్లో నిత్య ప్రార్ధనలు, ఉపవాస దీక్షలు జరుగుతున్న విషయం విధితమే. అదేవిధంగా మతసామరస్యానికి ప్రతిగా హిందూ సోదరులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇవ్వడం కొనసాగుతూనే ఉన్నాయి . మార్చి నిరాఖరులో ఉగాది, రంజాన్ రావడంతో 30వ తేదీ ఉగాది 31న రంజాన్ పర్వదినాలను చింతపల్లి మండల ప్రజలందరూ ఆనందంగా జరుపుకొని ఆస్వాదించి సుఖసంతోషాలతో మెలగాలని ఆత్మీయులు మధు, ఖలీల్ కోరారు.

## ఘనంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం

- **కవులు కళాకారులను వెలికితీయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం**
- **షాద్ నగర్ శాసనసభ్యులు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**
- **గ్రేడ్ 1 శాఖ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కవులకు ఘన సన్మానం**





షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 29):
షాద్ నగర్ లో గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం గ్రంథాలయ ప్రాంగణంలో కవులు కళాకారులకు భారతీయ సంస్కృతి-కుంభమేళా ప్రాశస్త్యం అంశంపై దాదాపు 20 మంది కవులకు నిర్వహించినారు. ప్రథమ, ద్వితీయ,తృతీయ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 5000 రూపాయలను,రెండో బహుమతిగా 3000 రూపాయలను,మూడవ బహుమతిగా 2000 రూపాయలు, కన్సోలేషన్ బహుమతిగా 1000 రూపాయలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ నిర్వహించని విధంగా నేడు ఎంతో అట్టహాసంగా ఈ యొక్క కవి సమ్మేళనం నిర్వహించడం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినంది చారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని,వాటికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. మన సంస్కృతి సంప్రదాయాలు మరుగున పడుతున్న వేళ... ఉగాది పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేయడం షాద్ నగర్ ప్రాంతవాసులకు ఎంతో శుభసూచకమని అన్నారు. రాబోయే రోజుల్లో కవులకు కళాకారులకు పెద్ద పీట వేసే విధంగా తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,సి వీరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి క్యూ సెట్ శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీలు జూపల్లి చంద్రశేఖర్, సింగపాగ అనిల్ కుమార్, ఆర్గనైజర్ మరియు మీడియా ప్రచార కార్యదర్శి అల్వాల దర్శన్ గౌడ్, ట్రెజరర్ నీళ్ళ రవీందర్ గౌడ్, జాయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖర్ అప్ప,డైరెక్టర్లు ర్యాకల శ్రీకాంత్,అక్రమ్,ఫయాజ్,రాజేష్ లడ్డు,తూము కృష్ణారెడ్డి,చీపిరి శివరాములు యాదవ్,ఆలోనిపల్లి రాజు గౌడ్,రవి నాయక్,జుట్టు అనిల్ కుమార్,ఏంబడి అనిల్ కుమార్ యాదవ్ తదితరులతోపాటు,గౌరవ అతిథులుగా బెజగం రమేష్,బండారి రమేష్,చెంది మహేందర్ రెడ్డి,వంగూరి గంగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, తూము కృష్ణారెడ్డి,చెంది తిరుపతిరెడ్డి, బస్వం అప్ప,మాజీ జెడ్పిటిసిలు పంది వెంకటరామిరెడ్డి,విశాల శ్రావణ్ రెడ్డి ,రాధాకృష్ణ, గోదా మాధవులు,డాకన్నగారి మనీష్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్,పి బాలు మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.
న్యాయా నిర్ణయితలుగా రాధాకృష్ణ మల్లికార్జున అప్ప సాహితి కళాభారతి రామారావు తదితరులు నిర్వహించారు.

## పండగలతో కొత్త ఉత్సాహం



శ్రీశైలం,మార్చి29: కొత్త జీవితాన్ని లేదా కొత్తగా వసంత వేళ నూతన ఆవిష్కరణలకు ఉగాదిని వేదికగా చేసుకుంటాం. ప్రకృతిలోని ప్రతి చర్యా కొన్ని సూత్రాలకు లోబడి ఉంటుంది. స్థిరపడటానికి కొంత సమయమూ అవసరమవుతుంది. ఎటువంటి సంఘర్షణైనా సద్దుమణ గడానికి సమయం కావాలి. పాతగాయం మానడానికి కొంత సమయం పడుతుంది. గాయాల బాధలను అధిగమించి మనోధైర్యంతో సాగడానికి పండగలు, పూజలు, తిథి,వార,నక్షత్రాలు ఎంతగానో దోహద పడతాయి. మనలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. మనిషిని ఎప్పటికప్పుడు కొత్తశక్తితో ముందుకు తీసుకుని వెళ్లగల చోదకం పండగలదే. కాలానికి ఎటువంటి గాయాలనైనా మాన్పగలిగే శక్తి ఉంది. అందుకే కాలం గడిచిన కొద్దీ పాత జ్ఞపకాలు పోయి కొత్త ఉత్సాహం నిండుతుంది. ఇలాంటి వాటి కోసమే పండగలు ఉన్నాయి. ఒక్కో అవసరానికి అనుగుణంగా ఒక్కో పండగ ఉంటుంది. ఉగాది కూడా ఇందులో భాగంగానే చూడాలి. కొత్తగా సాగుదామన్న ఆలోచనతో లేదా ఉత్సాహంతో ఉగాది మనకు శక్తిని ఇస్తుంది. పండగలకు లేదా కాలనికి అంత శక్తి ఉంది. ఉగాది కూడా అందులో భాగంగానే భావించాలి. షడ్రుచుల పచ్చడి, భక్ష్యం, పులిహోర ఇలా విభిన్న రుచులతో పండగ చేసుకుంటాం. కొద్ది రోజులు... సంవత్సరాలు... కొన్నిసార్లు జీవితకాలంలో ఆ గాయం మానకపోవచ్చు! ప్రతి ఒక్కరూ ఎవరికి వారుగా జీవించడంతో పాటు- వ్యక్తిగత అవసరాలు, అభిప్రాయాలు భిన్నంగా ఉండటం, ఒక్కొక్కరు ప్రపంచాన్ని చూసే దృక్పథం ఒక్కోలా ఉండటం సంభవిస్తుంటాయి. భారతీయ సంప్రదాయంలో పండలకు విశిష్ట స్థానం ఉంది. మనుషుల భావావేశాలకు సంబంధించిన విషయాల్లో గాయం, బాధ, దుఃఖాల నివారణ వారి జ్ఞాపకాలను బట్టి ఉంటుంది. నిజానికి కాలం పాత్ర ఇక్కడ పెద్దగా లేదనే అనిపిస్తుంది. వ్యక్తి ఆ బాధ నుంచి బయటపడాలి అనుకొని కూడా తగినంత దృష్టి పెట్టకపోతే, కాలం ఏమీ చేయలేదు. ఆలోచనల వల్ల, మానసిక స్థైర్యం వల్ల అన్నీ సాధ్యపడతాయి. ఇంద్రియాలు ఎంత త్వరగా కొత్త ఆలోచనల్ని గ్రహిస్తాయో, అంత త్వరగా పాత జ్ఞాపకాలు కనుమరుగవుతాయి. సంకల్పబలమే విజయానికి కారణమవుతుంది.

క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనే టప్పుడు, మనిషిలో నిరాశ చోటు చేసుకుంటూ ఉంటుంది. అటువంటప్పుడు, అసలు ఆ స్థితిని ఎదుర్కోగలమా అనే భయం, ఆందోళన కలుగుతాయి. పరిస్థితి ఎటువంటిదైనా, అది మనిషి ఎదుర్కోలేనంత పెద్దదేమీ కాదు. ఒక్కోసారి, కదలకుండా స్థిరంగా ఉండిపోయినట్లు కాలం భ్రాంతి కలిగిస్తుంది. అది కదిలి వెళ్లిన ప్రతిక్షణం, విజయం దిశగా పయనించే అవకాశాన్ని మనిషికి కల్పిస్తుంది. అవగాహనతో సమస్యను పరిష్కరించు కోవాలనే సంకల్పం అతడిలో దృఢంగా ఉంటే చాలు. అప్పుడు ఎంత జటిల సమస్యనైనా సులువుగా ఎదుర్కోగలిగే శక్తి మనిషికి ఏర్పడుతుంది! బాధల నుంచి బయటపడటానికి, మనిషికి తగిలిన గాయం మానడానికి ఎంతకాలం పడుతుందో ఎవరూ చెప్పలేరు. ప్రశాంతత లోపించినప్పుడు, సంతోషం దూరమైనప్పుడు మనిషి బాధపడటం సహజమే. తిరిగి ప్రశాంతత ఏర్పడి సంతోషం కలిగినప్పుడే మానసిక ఉల్లాసం ఉంటుంది. అందుకోసం పండగలు మనకు బాగా తోడ్పడతాయి. దీనికి మానసిక అనుభవాలు, దైవశక్తి ఎంతగానో తోడ్పడతాయి.

ఓ మనిషి జీవితకాలంలోని కొన్ని జ్ఞాపకాల కూర్పు. కొత్త జ్ఞాపకాలు పాతవాటిని వెనక్కి తోస్తుంటాయి. అప్పుడు చూస్తే, ఆ పాతజ్ఞాపకాలు మరో కోణంలో తక్కువ తీవ్రతతో కనపడతాయి. కొత్త అనుభవాల ప్రభావం ఆ గాయం మాన్పే పక్రియను వేగవంతం చేస్తుంది. అయినా కాలం గాయాన్ని మాన్పుతుందని చెప్పు కోవడానికి పండగలతో ఆనందాన్ని ఆస్వాదిస్తాం. అవన్నీ కూడా పండగలు, ఆచారాలు, పూజలతో కలుగుతుంది.

## పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో కాసిగూడెం లో ఇఫ్తార్ విందు



చండూర్ మార్చి 29 (సూర్య టుడే):
సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కేంద్రంలో జనగాం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాషిగూడెం లోని మజీద్ ఏ తఖ్వా మసీదులో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందుకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు.అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.సర్వమత సారం ఒక్కటేనని,మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ప్రభుత్వ పరంగా మొదటిసారిగా దావతే ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కు దక్కుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,మండల నాయకులు బైకని సైదులు యాదవ్, తుర్క కాష కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్,గడ్డం అంజయ్య, మాజీ వార్డు సభ్యులు తండా యాదయ్య,బెల్లంకొండ నర్సింహ, మంచాల ఐలయ్య,ఏర్పులా సాయి,బొంగు బుచ్చయ్య,లోడే పక్కిరా,ముస్లీం మైనారిటీ నాయకులు చాంద్ సాబ్, నజీర్,కరీం సాబ్,అజీమ్,షరీఫ్,రహీమ్, సలీం మున్నా హైమత్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లి మండలం ప్రాంతీయ గ్రామ ప్రజలందరికీ కొత్త సంవత్సర ఉగాది శుభాకాంక్షలు స్టేట్ యువజన కాంగ్రెస్ నాయకులు కునూ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



గుడిపల్లి సాయి సూర్య న్యూస్ మార్చ్ 29ఈ పండుగ ఈ కొత్త సంవత్సరం మీ జీవితాల్లో ఆనందం నింపాలి. ప్రతి కుటుంబం లోసంతోషం వెల్లివిరియాలి. అభివృద్ధి మార్గంలో మన నియోజకవర్గాన్ని, మన రాష్ట్రాన్ని ముందుకు
తీసుకెళ్లేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.మి కున్ రెడ్డి రాజశేఖరరెడ్డి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేట్ యువజన కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి ప్రాంత ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
ఆదివారం 30 మార్చి 2025




## ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త పన్ను రేట్లు తెలుసుకోండి మనీ సేవ్ చేసుకోండి..

దేశంలో ఏప్రిల్ 1, 2025 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొదలు కానుంది. ఈ క్రమంలో ప్రతి వ్యక్తి, ఉద్యోగి, వ్యాపారులు కూడా వచ్చే కొత్త పన్ను రేట్ల మార్పుల గురించి తెలుసుకోవాలి. వీటి గురించి తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆర్థిక నిబంధనల విషయంలో ఇబ్బంది లేకుండా ఉంటారు. %×అఏశీఎవ ఖఇ జష్ట్రుఅస్త్రవం%: ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త పన్ను రేట్లు తెలుసుకోండి..మనీ సేవ్ చేసుకోండి..ఇండియాలో ఏప్రిల్ 1, 2025 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొదలు కానుంది. ఇదే సమయంలో పలు ఆర్థిక నియామాల్లో మార్పులు రాబోతున్నాయి. ఈ మార్పులు భారతదేశంలోని ఉద్యోగులు, వ్యాపారులు సహా అనేక మందిపై ప్రభావం చూపించనున్నాయి. అయితే ఈసారి ఎలాంటి మార్పులు రానున్నాయి. జీఎస్టీ రేట్లలో




మార్పులు ఎలా ఉన్నాయనే ఇతర విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## గోల్డ్‌కు గట్టి పోటీ ఇస్తున్న వెండి..




దేశంలో బంగారం, వెండి ధరలు పైపైకి చేరుతున్నాయి. ఇదే సమయంలో వెండి రాబడులు బంగారం కంటే మించి పోవడం విశేషం. అయితే ఏ మేరకు పెరిగాయి. ఎంత లాభపడ్డాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.దేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. కానీ వెండి రేట్ల గురించి తెలిస్తే మాత్రం మీరు షాక్ అవుతారు. ఎందుకంటే వెండి ధరలు ఇప్పుడు గోల్డ్ కంటే ఎక్కువగా పెరగడం విశేషం. గోల్డ్ ధరలు అదుపు లేకుండా పెరిగి తాజాగా 92,150 రూపాయల వద్ద నిలిచాయి. అదే సమయంలో వెండి ధరలు కూడా రికార్డు స్థాయిలో పెరిగి కిలోకు 1.03 లక్షలకు చేరుకున్నాయి. అయితే ఇప్పుడు బంగారం ధర 99,000 రూపాయల వరకూ పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### బంగారాన్ని బీట్ చేసిన వెండి

2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో బంగారం 31.37% రాబడిని ఇవ్వగా, వెండి మాత్రం దాన్ని కూడా మించి 35.56% రాబడిని ఇచ్చింది. ఆర్థిక మార్కెట్లు ముఖ్యంగా నిఫ్టీ (5.29%), సెన్సెక్స్ (4.96%) తరచుగా ఈ రాబడిని ఇచ్చినప్పటికీ, బంగారం, వెండి పెట్టుబడిదారులకు అధిక లాభాలను అందించడం విశేషం. ఈ క్రమంలో మీరు వెండి మీద పెట్టుబడులు పెట్టడం, బంగారాని కంటే ఎక్కువ లాభాన్ని ఇస్తుందని నిపుణులు అంటున్నారు. మరికొన్ని రోజుల్లో వెండి ధరలు 1.25 లక్షల రూపాయలు దాటే అవకాశం ఉందని చెబుతున్నారు.

### ఈ పెరుగుదల ఎప్పటికీ కొనసాగుతుందా

గోల్డ్‌మన్ సాచ్స్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి పెద్ద బ్యాంకులు బంగారం ధర లక్ష్యాన్ని పెంచాయి. గోల్డ్‌మన్ సాచ్స్ 2025 చివరిలో బంగారం ఔన్సుకు %వి3,100 - వి%3,300 లక్ష్యాన్ని పెట్టింది. 2025లో బంగారం ఔన్సుక3,350 లక్ష్యాన్ని సూచించింది. ఈ ప్రణాళికలు ప్రపంచ ఆర్థిక మార్పులకు అనుగుణంగా మార్పు చేశారు.

బంగారం, వెండి ధరలు పెరిగే కారణాలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో యూరోపియన్ యూనియన్, కెనడాపై వాహన దిగుమతి సుంకాలు విధించామని ప్రకటించినపుడు, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈ చర్య వల్ల పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి సురక్షితమైన ఆస్తులపై పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు.

## పుష్కలంగా భారత ఆర్థిక నిల్వలు




ప్రపంచ దేశాల ఆర్థిక నిల్వలు తగ్గుతుంటే, భారత ఆర్థిక నిల్వలు భారీగా పెరుగుతున్నాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల మధ్య భారత్ బలంగానే కనిపిస్తోంది. వరుసగా మూడో వారం కూడా ఇండియా ఫారిన్ ఎక్స్ఛేంజ్ (ఫారెక్స్) రిజర్వ్ పెరిగాయి.వరుసగా మూడో వారం ఇండియా ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్ పెరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి శుక్రవారం రిలీజ్ చేసే రిపోర్ట్ లో భాగంగా తాజా డేటా ప్రకారం, 2025 మార్చి 21తో ముగిసిన వారానికి నిల్వలు 4.529 బిలియన్లు పెరిగి, 658.8 బిలియన్లకు (రూ.560,530,000 కోట్లు) చేరుకున్నాయి. అంతకు ముందు వారం %వి%305 మిలియన్ల స్వల్ప పెరుగుదల నమోదైందన సంగతి తెలిసిందే. అప్పుడు నిల్వలు %వి%654.271 బిలియన్లుగా ఉన్నాయి.భారత స్టాక్ మార్కెట్లు దాదాపు రెండు వారాలుగా పెరుగుతూ ఉండటం కరెన్సీ విలువల్లో మార్పులకు కారణమైంది. ఫారెక్స్ మార్కెట్లో భారత రూపాయిని స్థిరీకరించడానికి ఆర్‌బీఐ చేసిన ప్రయత్నాల కారణంగా కూడా ఈ స్థిరమైన పెరుగుదల వచ్చింది. నిల్వలు 2024 సెప్టెంబర్‌లో ఆల్ టైమ్ గరిష్ట స్థాయి %వి%704.885 బిలియన్లకు చేరుకున్నాయి. కానీ అప్పటి నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చింది.

## ధోనీ ఖాతాలో సూపర్ రికార్డ్



చెపాక్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్?లో చెన్నై సూపర్ కింగ్స్ 50 పరుగుల తేడాతో ఓడింది. ఆర్సీబీ నిర్దేశించిన 197 పరుగుల లక్ష్య ఛేదనలో చెన్నై 146-8కే పరిమితమైంది. అయితే మ్యాచ్? ఓడినప్పటికీ చెన్నై ఇన్నింగ్స్?లో ధోనీ బ్యాటింగే హైలైట్. ఈ మ్యాచ్?లో 9వ స్థానంలో బరిలోకి దిగినా 30 పరుగులతో అజేయంగా నిలిచి ఆకట్టుకున్నాడు. ధనాధన్ షాట్లతో ధోనీ అలరిస్తుంటే ప్రేక్షకులు ఫుల్ ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా చివర్లో ఓవర్లో 2 సిక్స్?లు, 1 ఫోర్?తో చెపాక్ స్టేడియాన్ని ఉర్రూతలూగించాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్? కెరీర్?లో ఓ అరుదైన రికార్డ్? ఖాతాలో వేసుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్? జట్టు తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్?గా మహీ రికార్డ్? కొట్టాడు. 26 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతడు ఈ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే సీఎస్కే మాజీ ప్లేయర్ సురేశ్ రైనా (4687 పరుగులు)ను ధోనీ అధిగమించాడు. ఇప్పటివరకు చెన్నై తరఫున 204 ఇన్నింగ్స్?ల్లో ధోనీ 4699 పరుగులు చేశాడు. కాగా, ఐపీఎల్? కెరీర్?లో 9వ ప్లేస్?లో బ్యాటింగ్?కు రావడం ధోనీకి ఇది రెండోసారి.చెన్నై తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్లు

4699 – ధోని (204 ఇన్నింగ్స్)
4687 – సురేష్ రైనా (171 ఇన్నింగ్స్)
2721 – ఫాఫ్ డుప్లెసిస్ (86 ఇన్నింగ్స్)
2433 – రుతురాజ్ గైక్వాడ్ (67 ఇన్నింగ్స్)
1939 – రవీంద్ర జడేజా (127 ఇన్నింగ్స్)

ఈ సీజన్?లో స్టంపింగ్?లోనూ మహీ తన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్ల వెనకాల మెరుపు వేగంతో కదులుతున్నాడు. ఇటీవల ముంబయితో మ్యాచ్?లో సూర్యకుమార్ యాదవ్?ను సూపర్ స్టంపింగ్ చేసిన మహీ, తాజా మ్యాచ్?లో ఫిల్? సాల్ట్?కు చెక్ పెట్టాడు. ఈ రెండు స్టంపిగ్స్? కూడా రెప్పపాటు కాలంలో జరిగిపోవడం విశేషం. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. మహీ ఫైర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు.



# తెలుగులో చేసింది ఒక్కసినిమానే అయినా



అమ్ముడు అందాలు మాత్రం అదుర్స్

తాన్య రవిచంద్రన్... తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. ఉదయనిధి నటించిన నెంజుక్కు నీది చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత ఆయన శిబిరాజ్ 'మాయోన్' , రవి మోహన్ 'అకిలన్' చిత్రాలలో నటించింది. ఇటీవలే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటించిన రసవాడి చిత్రంతో అడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అరుణ్ విజయ్ నటిస్తున్న రెట్ట తల చిత్రీకరణలో బిజీగా ఉంది. తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న తాన్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్ముడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లెహంగాలో మైండ్ బ్లాంక్ చేస్తోంది తాన్య. లెహంగాలో ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే గ్లామర్ పోజులతో మతిపోగొట్టేస్తుంది తాన్య. నిషా కళ్లతో తాన్య మరింత గార్జియస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో కనిపించింది తాన్య రవిచంద్రన్. ఇందులో చిరు, నయనతార చెల్లి పాత్రలో నటించింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రాలేదు.

## టాలీవుడ్‌లో వరుస సినిమాలతో కీర్తిసురేష్ బిజీబిజీ



భోళా శంకర్ వచ్చి రెండేళ్లు కావొస్తుంది.. ఇప్పటి వరకు మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కీర్తి సురేష్. దానికి ముందు దసరాలో నానితో నటించారీమే. ఈ సినిమాలో వెన్నెల పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఆఫర్స్ కూడా బాగానే వచ్చాయి. కానీ తమిళం, హిందీపైనే ఎక్కువగా ఫోకస్ చేసారు కీర్తి. తాజాగా మళ్లీ ఈమె చూపులు టాలీవుడ్‌పై పడుతున్నాయి. కీర్తి సురేష్ ఓకే అనాలే గానీ తెలుగులో ఈమెకు అవకాశాల కొరత ఎప్పుడూ రాలేదు. కాకపోతే చాలా సెలెక్టివ్‌గా కథలు ఎంచుకుంటారు కీర్తి. పైగా పెళ్లి హడావిడి, బాలీవుడ్ డెబ్యూ ఇవన్నీ ఉండేసరికి తెలియకుండానే తెలుగులో భారీ బ్రేక్ వచ్చేసింది. దీన్ని ఒకేసారి తీర్చేయాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. కన్నివేది త్వరలోనే విడుదల కానున్నాయి. వీటితో పాటు మలయాళంలో టొవినో థామస్‌తో ఓ సినిమా చేస్తున్నారు.

## రామ్‌మందిర్ వాచ్‌ను ధరించిన సల్మాన్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సికిందర్ సినిమా ఆదివారం (మార్చి 30) విడుదల కానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా సల్మాన్ ఖాన్ ఇటీవల ప్రత్యేక గడియారం ధరించి పోజులిచ్చాడు. ఈ గడియారం 'రామ జన్మభూమి ఎడిషన్' కు సంబంధించినది. ఇది సల్మాన్ అభిమానుల దృష్టిని బాగా ఆకర్షించింది. అదే సమయంలో వివాదాస్పదమూ అయ్యింది. సల్మాన్ రామ జన్మభూమి వాచ్ ధరించడంపై ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి. సల్మాన్ తప్పుచేశాడని, క్షమాపణ చెప్పాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. 'సల్మాన్ ఖాన్ రామమందిరానికి సంబంధించిన వాచ్‌ను ధరించాడు. ముస్లింగా ఉన్నప్పుడు అలాంటి గడియారాన్ని ధరించడం హరామ్' అని ఆల్ ఇండియా ముస్లిం జమాత్‌కు చెందిన మౌలానా షాహబుద్దీన్ రజ్వీ సల్మాన్ పై విమర్శలు చేశారు. అభ్యంతరం వ్యక్తం చేసిన ముస్లిం సంఘాలు




## దర్శకుడి కోసం కష్టపడుతున్న హృతిక్‌రోషన్

హృతిక్ రోషన్.. పేరుకి బాలీవుడ్ హీరో అయినా కూడా తెలుగులోనూ ఈయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ బాగానే ఉంది. పైగా ఇప్పుడు ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2లో నటిస్తున్నారు కాబట్టి హృతిక్ సినిమాల గురించి మనోళ్లు కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే వార్ 2 తర్వాత క్రిష్ 4 చేయబోతున్నారు హృతిక్ రోషన్. దీనికి దర్శకుడెవరో కూడా తెలిపోయిందిప్పుడు. హృతిక్ కెరీర్‌లో ఎన్ని సినిమాలున్నా.. క్రిష్ ఫ్రాంచైజీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సిరీస్‌లో



వచ్చిన కోయి మిల్ గయా, క్రిష్ 2, క్రిష్ 3 బ్లాక్‌బస్టర్ అయ్యాయి. అందుకే క్రిష్ 4 కోసం చాలా ఏళ్లుగా వేచి చూస్తున్నారు ఫ్యాన్స్. బడ్జెట్ కారణంగా హోల్డ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు కన్ఫర్మ్ అయింది. హృతిక్ రోషన్ ఈ సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు.



## శ్రీలంకలో ఎంజాయ్ చేస్తున్న భాగ్యశ్రీ

హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉంది. రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది. దీంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా తన సోషల్ మీడియాలో శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేసింది. శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. బెడ్ పై మామిడిపండ్ల ముక్కలను పెట్టుకొని, వాటిని వయ్యారంగా తింటూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలను ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో షేర్ చేస్తూ.. శ్రీలంక వైబ్ కు మ్యాచ్ అయ్యేలా కాస్త స్వీట్ నెస్.. ఎవరైనా మామిడిని ప్రేమించే వారున్నారా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## రిలేషన్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టం : విజయ్‌వర్మ

మొన్నటివరకు ప్రేమపక్షుల్లా విహరించిన మిల్కీ బ్యూటీ తమన్నా, నటుడు విజయ్ వర్మ రిలేషన్‌కి పులిస్టాప్ పడిందని కొద్ది రోజులుగా జోరుగా చర్చ నడుస్తుంది. ఇక వారిద్దరు కలిసి ఉండలేరని, ఎవరి దారులు వారు చూసుకున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ సమయంలో విజయ్ వర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



రిలేషన్‌షిప్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టమైన పని. దాన్ని ఐస్‌క్రీమ్ తిన్నట్లుగా ఆస్వాదించాలి.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com